క్లుప్తంగా

రాజశ్యామల యాగానికి మంత్రికి ఆహ్వానం



మంత్రి ధర్మానకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న అప్పలనాయుడు

లావేరు: పెదలింగాలవలసలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో రాజశ్యామల యాగం జరగనుంది. సర్పంచ్ లుకలాపు యశోద, ఏఎంసీ మాజీ డైరెక్టరు అప్పలనాయుడుల సౌజన్యంతో జరుగుతున్న యాగంలో పాల్గొనాలని కోరుతూ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు కమిటీ సభ్యులు శ్రీకాకుళంలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. యాగం నిర్వహణ గురించి అప్పలనాయుడు మంత్రికి తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో ఎచ్చెర్ల మండల పార్టీ నాయకుడు జరుగుళ్ల శంకరరావు, గోవిందపురం, కొత్తకోట పంచాయతీల మాజీ సర్పంచ్‌లు గొర్లె అప్పలనాయుడు, శివాంగం నాగరాజు, లావేరు హైస్కూల్ పీఎంసీ చైర్మన్ లంకలపల్లి మల్లేశ్వరరావు ఉన్నారు.

అన్నపూర్ణ పథకానికి విరాళం

శ్రీకాకుళం కల్చరల్: రిమ్స్‌లో నిర్వహిస్తున్న సత్యసాయి అన్నపూర్ణ నిత్య అన్నదాన పథకానికి పలాసకు చెందిన పారిశ్రామికవేత్త తాలాసు శ్రీనివాసరావు రూ.54 వేలు విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని జిల్లా అధ్యక్షుడు ఎన్ని లింగరాజు ద్వారా ట్రస్టు ప్రెసిడెంట్ గంగుల రమణబాబుకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రమణాబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రికి ఆర్థిక స్తోమత తక్కువగా ఉన్న రోగులు.. వారి సహాయకులు మాత్రమే వస్తారని అలాంటి వారికి నిత్య అన్నదాన పథకం ఎంతో ఉపయోగపడుతోందనే ఉద్దేశంతో 12 ఏళ్లుగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా సత్యసాయి సేవా సంస్థల సమన్వయకర్త సూర రామచంద్రరావు, పలాస రామకృష్ణాపురం సత్యసాయి విద్యా విహార్ స్కూల్ కరెస్పాండెంట్ మల్ల రామేశ్వరరావు పాల్గొన్నారు.

జరజాంలో మొక్కలు నాటివేత

ఎచ్చెర్ల క్యాంపస్: జరజాం గ్రామంలో రోడ్లకు ఇరువైపులా ప్లానిటేషన్ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కలు నాటారు. రోడ్డు పక్కల, చెరువు గట్లపై మొక్కలు నాటుతున్నట్టు ఏపీవో శోభాదేవి చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శీరపు శ్రీరాంమూర్తి, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మహిళ మల్లయోధులను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని కోరుతూ భారత్ బచావో ఏపీ కమిటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ కూడలిలో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కమిటీ ప్రతినిధులు ఒ.జగన్నాథరావు, దళిత బహుజన ఫ్రంట్ నాయకుడు పెంకి చిట్టిబాబు మాట్లాడుతూ.. ఎంపీని అరెస్టు చేయాలని రెండు నెలలుగా పోరాట చేస్తున్నా చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. డీటీఫ్ నాయకులు కోత ధర్మారావు, డి.గణేష్ పాల్గొన్నారు.

రణస్థలం ఎంపీడీవోగా రమణమూర్తి

రణస్థలం: రణస్థలం మండలాభివృద్ధి అధికారిగా ఆర్.వి.రమణమూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంలో పంచాయతీరాజ్ ఏవోగా పనిచేసి పదోన్నతిపై ఇక్కడ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాహ్వానితుడు పిన్నింటి సాయికుమార్‌ను ఎంపీడీవో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏవో వి.ధనుంజయరావు, క్రిష్ణాపురం సర్పంచ్ కంబపు రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కంబపు నర్సింహులు, గురాన ప్రసాద్, కెల్ల కృష్ణారావు, మహంతి సత్యనారాయణ ఉన్నారు.

నరేంద్రమోదీ దేశానికి ఆదర్శం

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ సేవలు, సంక్షేమ పాలన దేశానికే ఆదర్శనీయమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సుహాసిని ఆనంద్ అన్నారు. సోమవారం శ్రీకాకుళం నగరంలోని క్లాత్ మర్చెంటు అసోసియేషన్ భవన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల సేవా సుపరిపాలన, పేదల సంక్షేమం కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గోల్డ్ మర్చంట్ సంఘం జిల్లా అధ్యక్షులు పేర్ల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

8న తూలుగు ఉప సర్పంచ్ ఎన్నిక

అరసవల్లి: రాష్ట్రంలో వివిధ కారణాలతో ఖాళీలుగా ఉన్న పంచాయతీల ఉపసర్పంచ్‌ల స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవలే విడుదల చేసిందని, ఈమేరకు జిల్లాలో గార మండలం తూలుగు పంచాయతీలో ఉపసర్పంచ్ స్థానానికి ఈనెల 8వ తేదీ ఉదయం ఎన్నిక నిర్వహిస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్ తెలియజేశారు. ఈ ఎన్నికకు పర్యవేక్షణాధికారిగా గార మండల ఇంజినీరింగ్ అధికారి ఎస్.చక్రధర్‌ను నియమించినట్లుగా పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఎన్నికను జరపాల్సి ఉందని, ఎన్నిక అనంతరం వెంటనే ఫలితాన్ని ప్రకటించనున్నామని ఆయన వివరించారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత



శ్రీకాకుళం రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

- ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ జగదీశ్వరరావు
- ఊరూరా ర్యాలీలు

ఎచ్చెర్ల క్యాంపస్: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వరరావు అన్నారు. ఎస్ఎం పురం క్యాంపస్‌లో సోమవారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ–విద్యార్థుల పాత్రపై డైరెక్టర్ మాట్లాడారు. ప్రస్తుతం ప్లాస్టిక్ కాలుష్యం, వర్షాలు తగ్గటం, వర్షపు నీరు భూ గర్భంలోకి ఇంకక పోటం, అటవీ విస్తీర్ణం తగ్గటం, గ్లోబర్ వార్మింగ్ భవిష్యత్తుకు ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడ, ఇంకుడు గుంతల ఏర్పాటు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పర్యావరణం దెబ్బతింటే భవిష్యత్ తరాలు అనేక నష్టాలు ఎదుర్కొంటాయన్నారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ ఎల్‌డీ సుధాకర్‌బాబు, పరిపాలనాధికారి ముని రామకృష్ణ, డీన్ అఫ్ అకడమిక్ కొర్ల మోహన్‌కృష్ణ చౌదిరి పాల్గొన్నారు.

సమిష్టి బాధ్యత

గార: పర్యావరణాన్ని పరిరక్షించడం సమిష్టి బాధ్యతని తహసీల్దార్ జెన్ని రామారావు అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి మండలస్థాయి అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. పర్యావరణానికి ముప్పు తెచ్చే పనులకు స్వస్తి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవ రమణయ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

దోమాంలో..

ఎచ్చెర్ల క్యాంపస్: దోమాం గ్రామంలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం సత్యసాయి ప్రేమ తరు కార్యక్రమం చేపట్టారు. సత్యసాయ సేవా సంస్థల అధ్యక్షుడు లింగరాజు, ప్రతినిధులు పాల్గొన్నారు.

బుడుమూరులో..

లావేరు: పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని బుడుమూరు సంజీవిని పర్యావరణ పరిరక్షణ సేవా సంఘం అధ్యక్షుడు కూన రామం అన్నారు. సంఘం ఆధ్వర్యంలో బుడుమూరులో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. ఆనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషి బతకడానికి ప్రాణధారమైన ఆక్సిజన్ కావాలంటే మొక్కలు తప్పనిసరిగా పెంచాలన్నారు. సంజీవిని పర్యావరణ పరిరక్షణ సేవా సంఘం కార్యదర్శి పండి గోపాలరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని మహిళా సమాఖ్య ప్రతినిధులు అన్నారురు పర్యావరణ పరిరక్షణ దినం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. చెట్లు పెంచాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏపీఎం సుజాత, ఎంఎంఎస్ వోపీ అధ్యక్షురాలు మూల క్రిష్ణవేణి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో..

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించవచ్చునని సెట్‌శ్రీ సీఈవో ప్రసాదరావు, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ వెంకట్ ఉజ్వల్, జిల్లా క్రీడా ప్రాధికారిత సంస్థ చీఫ్ కోచ్ శ్రీధర్ అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని స్విమ్మింగ్ పూల్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీకాకుళం సెంట్రల్, లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీకాకుళం హర్షవల్లి ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు హారిక ప్రసాద్ అధ్యక్షతన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు వావిలపల్లి జగన్నాథనాయుడు, పొన్నాడ రవికుమార్, తర్లాడ అప్పలనాయుడు, గేదెల గాంధీ, తూర్పుగోదావరి జిల్లా డీఎస్‌డీవో శ్రీనివాసరావు, శాసపు జోగినాయుడు, స్విమ్మింగ్ కోచ్ కాంతారావు, సుభాన్ పాల్గొన్నారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రతిఒక్కరు మొక్కలునాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పాటుపడాలని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీరాములు పిలుపునిచ్చారు. కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను బోటనీ, ఎన్ఎస్ఎస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల నుంచి అరసవల్లి జంక్షన్ వరకు ర్యాలీ చేశారు.



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మొక్కలు నాటుతున్న క్లబ్ ప్రతినిధులు



గార: ర్యాలీలో తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు



ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీ ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

అభివృద్ధి చేసిన ప్రభుత్వానికే పట్టం



వలంటీర్‌ను సన్మానిస్తున్న మంత్రి ధర్మాన

- మంత్రి ధర్మాన ప్రసాదరావు
- గేదేలవానిపేటలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

శ్రీకాకుళం రూరల్: అభివృద్ధి చేసిన ప్రభుత్వానికే పట్టం కట్టాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు కోరారు. గేదేలవానిపేట గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయ్యిందని.. ఈ సమయంలో అభివృద్ధి ఏస్థాయిలో జరిగిందో తెలుసుకుందామని గడప గడపకు వచ్చామన్నారు. పాలనలో మార్పుల కారణంగా గ్రామ సచివాలయాలు వచ్చాయన్నారు. వీటి ఏర్పాటుతో గ్రామానికి చెందిన పరిపాలన అంతా సచివాలయంలోనే జరుగుతోందన్నారు. లంచం లేని సమాజం తీసుకొచ్చేందుకు నాలుగేళ్లు పట్టిందన్నారు. పింఛన్ల పంపిణీలో, ఇతరత్రా సంక్షేమ పథకాల్లో ఎవరైనా లంచం తీసుకున్నారా అని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో లంచం లేనిదే ఏ పని జరిగేది కాదని మంత్రి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నిష్పక్షపాత ధోరణిలో భాగంగా ప్రజలకు పథకాలు అందిస్తుంటే చంద్రబాబు మాటలు అర్థరహితంగా ఉన్నాయన్నారు. అధికారం ఉంటే ఆ సాకుతో కొద్దిమంది ధనవంతులకు ప్రజాధనాన్ని దోచిపెట్టే వ్యక్తి చంద్రబాబు అని.. ఇవాళ రైతులకు పెట్టుబడి సాయం కింద రూ. 20 వేలు ఇస్తామని అధికారం కోసం అబద్ధపు ప్రకటనలు చేస్తున్నారని.. మరి గతంలో ఎందుకు ఇవ్వలేని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి డబ్బులు తగలబెడుతన్నారని అన్నవ్యక్తి.. ఇప్పుడేమో ఇద్దరు పిల్లలు ఉంటే తల్లికి వందనం పేరిట రూ.30 వేలు ఇస్తామని అబద్ధపు ప్రకటనలు గుప్పిస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు లాంటి వ్యక్తిని నమ్మితే ప్రజలకు గుండు సున్నా మిగులుతోందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పాఠశాలలకు మహర్దశ పట్టిందన్నారు. నాణ్యమైన విద్యను అందించే దిశగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహిళా సంఘాలను చంద్రబాబు మోసం చేస్తే అవే సంఘాలకు ముఖ్యమంత్రి జగన్ ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచారన్నారు. యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ దేశ చరిత్రలోనే ఏపీ రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చాయన్నారు. అనంతరం వలంటీర్లను మంత్రి ధర్మాన సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంబటి శ్రీనివాసరావు, మూకళ్ల తాతబాబు, చిట్టి జనార్దన్‌రావు, బోర చిన్నంనాయుడు, గంగు నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

రాజేష్ కుటుంబానికి అండగా ఉంటాం



రాజేష్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అరసవల్లి: ఇసుక రవాణా వ్యవహారంలో ఇటీవల హత్యకు గురైన అరసవల్లికి చెందిన సదాశివుని రాజేష్ కుటుంబానికి కుల సంఘం తరఫున అండగా ఉంటామని రాష్ట్ర శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ భరోసా ఇచ్చారు. సోమవారం ఆయన అరసవల్లిలో రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. హత్య జరిగిన తీరు, కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. హత్యకు కారకులైన వారికి కఠిన శిక్షలు పడేలా పోలీస్ ఉన్నతాధికారులను కోరుతామన్నార. ఈయన వెంట రాజేష్ తండ్రి సదాశివుని కాశీనాథ్, ఎం.వి.జె.మోహనరావు, బలివాడ రవి ఉన్నారు.

సీఎం జగన్‌తోనే పారదర్శక పాలన

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



తిరుపతిపాలెంలో మహిళలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పారదర్శక పాలన సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్నామన్నారు. బంటుపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని బంటుపల్లి, తిరుపతిపాలెం గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని తెలియజేశారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వీధి కాలువలు నిర్మించాలని పలువురు ఎమ్మెల్యేను కోరగా.. త్వరలోనే సీసీ కాలువలు, రోడ్లు వేస్తామన్నారు. నిరంతరం ప్రజాసంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల నాయకులు మహంతి పెదరామినాయుడు, లంకలపల్లి ప్రసాద్, చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, కిల్లారి రమణ, మండల మహిళ అధ్యక్షురాలు గురాన మానస, బంటుపల్లి మాజీ సర్పంచ్ పాశపు ముకుంద, తిరుపతిపాలెం గ్రామ నాయకులు ఆకుల గోపి, మండల రవి, వాళ్లె హరిబాబు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం



మాట్లాడుతున్న చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతోందని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. దోమాం గ్రామంలో పల్లె పల్లెకు ఎంపీపీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నవరత్నాలు పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నట్టు చెప్పారు. ప్రధానంగా మహిళా సాధికారితను దృష్టిలో పెట్టుకొని వారిపేరునే పథకాలు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దోమాం గ్రామంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ. 11.29 కోట్లు అందిందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు మురళీధర్ బాబా, సర్పంచ్ బోర సరోజిని, ఎంపీటీసీ సభ్యుడు శీరపు శ్రీరాంమూర్తి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న వెంకటరమణ

జి.సిగడాం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వాతుడు మీసాల వెంకటరమణ అన్నారు. జి.సిగడాం గ్రామ సచివాలయంలో సిబ్బందితో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కీర్తి తవుడమ్మ, మండల జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, నాయకులు ముద్దాడ గౌరీ, మహాదాస్యం నారాయణరావు, పంచాయితీ కార్యదర్శి సాహు, డిజిటల్ అసిస్టెంట్ పాగిరి రాము ఉన్నారు.

8న జి.సిగడాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ఈ నెల ఎనిమిదో తేదీ ఉదయం జి.సిగడాం గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ నిర్వహిస్తారని వెంకటరమణ తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

చిన్నికృష్ణ మృతికి సంతాపం



మౌనం పాటిస్తున్న న్యాయవాదులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా కోర్టులో న్యాయవాదిగా పని చేసిన చిన్నికృష్ణ మృతి బాధాకరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. చిన్నికృష్ణ అనారోగ్యంతో ఇటీవల చనిపోవడంతో సంతాపసభను జిల్లా బార్ అసోసియేషన్ భవనంలో సోమవారం నిర్వహించారు. మొదటి అదనపు జిల్లా జడ్జి కె.శ్రీదేవి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శారదాంబ, డీఎల్ఎస్ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడులు చిన్నికష్ణ సేవలను కొనియాడారు.

ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు, కార్యదర్శి పి.రాము, బైరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పరిశ్రమలు సహకరించాలి

- ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

రణస్థలం: పైడిభీమవరం పారిశ్రామికవాడలోని పరిశ్రమల యాజమాన్యాలు సామాజిక కార్పొరేట్ బాధ్యతలో భాగంగా నియోజకవర్గంలోని గ్రామాలభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రేయాస్ పరిశ్రమ యాజమాన్యంతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తోటపల్లి కాలువ పనులు భూసేకరణలో భాగంగా అక్కడక్కడ నిలిచిపోవడం వలన సాగు భూములకు సాగునీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇందుకు పరిశ్రమ సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ. 20 లక్షలు వెచ్చించి తోటపల్లి కాలువ పనులకు సహకారం అందించాలని కోరారు. అలాగే ఎచ్చెర్ల నియోజకవర్గంలో అర్హత కలిగి ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. సమావేశంలో శ్రేయాస్ పరిశ్రమ ప్రతినిధి గోపాల కృష్ణారెడ్డి, రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పైడిభీమవరం మాజీ సర్పంచ్ లంకలపల్లి ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకుడు పాశపు ముకుందరావు ఉన్నారు.

ఆపదలో ఉన్నవారికి సాయం



సహాయక చర్యల్లో లయన్స్‌క్లబ్ సభ్యులు

శ్రీకాకుళం అర్బన్: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో లయన్స్‌క్లబ్ ముందుంటుందని క్లబ్ జోనల్ చైర్మన్ నటుకుల మోహన్, పూర్వపు అధ్యక్షుడు బాడాన దేవభూషణరావు అన్నారు. ఒడిశా బాలాసోర్ దరి బహనాగ రైల్వేస్టేషన్‌లో సంభవించిన రైలు దుర్ఘటన ప్రాంతాన్ని క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సభ్యులు సోమవారం సందర్శించారు. అక్కడ సహాయక చర్యలను చేపడుతున్న బృందాలతో కలిసి మంచినీటి బాటిళ్లు, బిస్కెట్, మిక్చర్ పేకెట్లను పంపిణీ చేశారు. క్షతగాత్రులను పరామర్శించారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ



రమాదేవిని అభినందిస్తున్న సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ఎంపీడీవోగా పి.రమాదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆరు నెలల క్రితం రెగ్యులర్ ఎంపీడీవో పావని బదిలీ అనంతరం ఇన్‌చార్జి పాలన నడుస్తుంది. తాజాగా రమాదేవిని ఇక్కడ అధికారులు నియమించారు. కార్యాలయ సిబ్బంది ఆమెను అభినందించారు.

వలంటీర్లకు సత్కారం

జి.సిగడాం: గ్రామ వలంటీర్ల సేవలు అభినందనీయమని వైస్ ఎంపీపీ మీసాల సాధ్వీమణి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల జెసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ అన్నారు. నిద్దాం గ్రామ సచివాలయం పరిధిలోని వలంటీర్లను సోమవారం సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, నాయకులు మీసాల రాంబాబు, నల్లి తవిటినాయుడు, ముగ్గ శ్రీనివాసరావు ఉన్నారు.

నియామక పత్రాల అందజేత

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు కార్యకర్తలను ఎంపిక చేశారు. వీరికి మంత్రి ధర్మాన ప్రసాదరావు తన క్యాంపు కార్యాలయంలో సోమవారం నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గార ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి రాధామాధవి, వైఎస్సార్‌సీపీ నాయకుడు అంబటి శ్రీనివాసరావు ఉన్నారు.

కూర్మనాథుడికి విశ్రాంత న్యాయమూర్తులు పూజలు

గార: ప్రముఖ విష్ణుక్షేత్రం శ్రీకూర్మం కూర్మనాథున్ని తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్, రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ చంద్రయ్య, జస్టిస్ యతిరాజులు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం మూలవిరాట్, లక్ష్మీసన్నిధిలో గోత్రనామాలతో పూజలు జరిపించుకున్నారు. అర్చకులు కిషోర్‌బాబు ఆశీర్వచనం చేయగా, నర్సుబాబు తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కూడా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీసన్నిధి, వైష్ణవీదుర్గ, తాబేళ్ల పార్కులను సందర్శించారు.

సంక్షిప్తంగా..

సక్రమంగా భూసర్వే

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూసర్వేను సక్రమంగా చేపట్టాలని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు సిబ్బందికి సూచించారు. సర్వేయర్లు, వీఆర్వోలతో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనల మేరకు సర్వే ప్రక్రియ చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఖరీఫ్ సీజన్ కావడంతో రైతులు బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసేందుకు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ నిర్మల, భూ సర్వే డీటీ హనుమంతురావు, ఆర్ఐ రామచంద్రరావు ఉన్నారు

సేవలకు నిలయం రోటరీ క్లబ్

శ్రీకాకుళం అర్బన్: సమాజంలో సేవలకు నిలయంగా రోటరీక్లబ్ నిలుస్తోందని ఆ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 3020 ఎ.కె.ఎస్.భాస్కరరామ్ అన్నారు. రోటరీక్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ వారి ఆధ్వర్యంలో 2022–2023 సంవత్సరంలో ఆ క్లబ్ అధ్యక్షుడు కింతలి నాగేశ్వరరావు ఆధ్యక్షతన చేసిన సేవలను సోమవారం పరిశీలించారు. రోటరీక్లబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించి క్లబ్ చేస్తున్న సేవలను అభినందించారు. క్లబ్ ప్రాంగణంలో శాశ్వత ప్రాజెక్టు కోసం రూ.20 లక్షల స్వంత నిధులు ఇస్తామని భాస్కరరామ్ ప్రకటించారు. క్లబ్ సభ్యులు వి.వి.గోవిందరాజులు (కొండబాబు), డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

లావేరు: గురుగుబిల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను ఏపీవో ఆర్.సత్యవతి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పనులను సక్రమంగా చేపట్టాలని వేతనదారులకు సూచించారు. నిబంధనల మేరకు రెండు పూటలా పనులు చేస్తేనే వేతనం గిట్టుబాటు అవుతోందన్నారు. టీఏ గౌరునాయుడు, ఎఫ్ఏ రామారావు, మేట్‌లు ఉన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు

శ్రీకాకుళం క్రైమ్: మద్యం తాగి వాహనాన్ని నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై వి.సందీప్‌కుమార్ అన్నారు. అంబేడ్కర్ కూడలిలో సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన ఒకరిపై, బహిరంగంగా మద్యం తాగిన ముగ్గురిపై కేసు నమోదు చేశారు.